క్లుప్తంగా

యూటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



యూటీఎఫ్ కాలండర్ల ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : యూటీఎఫ్ క్యాలండర్లను ఆదివారం స్థానిక స్వగృహంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిచే ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షుడు సత్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా అడిట్ కన్వీనర్ దస్తగిరి, కౌన్సిలర్లు గోపాల్, సుధాకర్, వెంకటేశ్వర్లు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాఖ్య నూతన అధ్యక్షుడిగా ధనుంజయ



అభినందిస్తున్న ఆర్యవైశ్యులు

బేతంచెర్ల: నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య నూతన ప్రథమ అధ్యక్షుడుగా బేతంచెర్ల పట్టణానికి చెందిన ధనుంజయ, ప్రధాన కార్యదర్శిగా రాజేంద్ర కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గుప్తా, జిల్లా అధ్యక్షులు నాగ మహేష్, మాజీ రాజ్య సభ్యులు టీజీ వెంకటేష్, ఆర్య వైశ్య మహాసభ ప్రథమ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుకు దనుంజయ, రాజేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

వడ్డెర సొసైటీలకు గనులు కేటాయించాలి



మాట్లాడుతున్న శిల్పిసుబ్బరాయుడు

బనగానపల్లె రూరల్ : వడ్డెర సొసైటీలకు బ్యాంకుల ద్వారా రుణాలు, మైనింగ్ గనులు కేటాయించాలని అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి శిల్పిసుబ్బరాయుడు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వడ్డెర సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వడ్డెరులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, తమ ఆర్థికాభివృద్ధికి ఎలాంటి పూచీలేకుండా బ్యాంక్ రుణాలు, మైనింగ్ లీజులను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగన్న,సుబ్బరాయుడు, నాగరాజు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దానం



నేత్రాలు దానం చేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన సుబ్బారావు(80) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని భార్య పుష్పలత, కుటుంబ సభ్యులకు అవయ దానం ఆవశ్యకతను లైఫ్ యువనేత్ర సేవా సమితి సభ్యులు వివరించడంతో నేత్ర దానానికి అంగీకరించారు. కర్నూలు రెడ్ క్రాస్ ఐ బ్యాంక్‌కు సమాచారం ఇవ్వడంతో వైద్యులు మృతుని నేత్రాలు సేకరించి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా తీసుకున్నారు. కార్యక్రమంలో లైఫ్ యువనేత్ర సేవా సమితి సభ్యులు రంగారెడ్డి, హరికృష్ణ, విజయ్ పాల్గొన్నారు.

వివేకానందుని బాటలో నడవాలి



శోభా యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : ప్రపంచంలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను చాటిన స్వామి వివేకానంద చూపిన బాటలో యువత నడవాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ కొట్రికె హరికిషన్, వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మలిశెట్టి జగన మోహన్ పిలుపునిచ్చారు. ఈ నెల 12న నిర్వహించే వివేకానంద జయంతిని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ఆదివారం పట్టణంలో చేపట్టిన ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద ఉన్న వివేకానంద విగ్రహం వద్ద నుంచి పాతబస్టాండ్ మీదుగా ఎస్కేపీ హైస్కూల్, పట్టణ పుర వీధుల గుండా ర్యాలీ సాగింది. కార్యక్రమంలో సమితి అధ్యక్ష,కార్యదర్శులు నాగభూషణంరెడ్డి, జోన్న లగడ్డ శ్రీనివాసులు, సభ్యులు కృష్ణ,సాయినాథ్, రంగ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌తో 'పేరాకు' ప్రత్యేక అనుబంధం

- సీఎం జగనన్న వెంటే మేము
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో పేరా కుటుంబ సభ్యులు

కోవెలకుంట్ల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని పట్టణానికి చెందిన రైతు బాంధవుడు దివంగత పేరా రామసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. పేరా వారసుడిని తానేనని చెప్పుకుంటూ పేరా తమ్ముడి కుమారుడు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరడంపై ఘాటుగా స్పందించారు. దివంగత వైఎస్సార్....పేరా రామసుబ్బారెడ్డిని పేరు పెట్టి ఎంతో ఆప్యాయంగా పలకరించేవారని గుర్తు చేసిన వారు తాము సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటే ఉన్నామని తేల్చిచెప్పారు. ఆదివారం ఎమ్మెల్యే కాటసాని కోవెలకుంట్లలోని 'పేరా' స్వగృహానికి వెళ్లిన సందర్భంగా పేరా రామసుబ్బారెడ్డి సతీమణి, కోవెలకుంట్ల మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు పేరా లక్ష్మమ్మ, కుమారుడు పేరా నారాయణరెడ్డి, కుమార్తెలు సుజాతమ్మ, వెంకటమ్మ, సుమతి పైవిధంగా స్పదించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో ఉన్న సంబంధాలు గుర్తు చేసిన పేరా కుటుంబ సభ్యులు వైఎస్సార్ మరణానంతరం ఆయన కుమారుడు ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్సార్‌సీపీలో కొనసాగుతున్నామన్నారు. మాతో పాటు కోవెలకుంట్ల, గుళ్లదూర్తి, ఆల్వకొండలో గ్రామాల్లో ఉన్న మా బంధువులు, స్నేహితులు, అభిమానులు మా వెంటే ఉన్నారన్నారు. మేమంతా ఎప్పటికీ వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతామని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. పేరా రామసుబ్బారెడ్డి సతీమణి, మాజీ జెడ్పీటీసీ పేరా లక్ష్మమ్మకు ఇటీవల బైపాస్ సర్జరీ జరిగింది. దీంతో సీఎం సహాయ నిధి నుంచి రూ. 3 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ చెక్కును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కంపమల్ల సర్పంచ్ లోకేశ్వరరెడ్డి, పేరా భాస్కర్‌రెడ్డి, గుళ్లదూర్తి, ఆల్వకొండ వైఎస్సార్‌సీపీ నాయకులు పేరా నాగార్జునరెడ్డి, మహేశ్వరరెడ్డి, నరసింహారెడ్డి, బుచ్చిరామిరెడ్డి, బాలస్వామిరెడ్డి, భూమా రామకృష్ణారెడ్డి, దస్తగిరిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, దుత్తల చిన్న నరసింహారెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.



పేరా రామసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

శ్రీధర్‌రెడ్డి రాజకీయ జీవితానికి చెక్!

పేరా కుటుంబం చేసిన ప్రకటనతో పేరా రాజకీయ వారసుడిని చెప్పుకుంటున్న డాక్టర్ పేరా శ్రీధర్‌రెడ్డి రాజకీయ జీవితానికి చెక్ పడినట్లు అయింది. పేరా కుటుంబంతా ఒకటేనని.. తామంతా టీడీపీకి మద్దతు ఇస్తున్నట్లు ఇటీవల శ్రీధర్‌రెడ్డి చెప్పిన మాటల్లో వాస్తవం లేదని తేలిపోయింది. శ్రీధర్‌రెడ్డి టీడీపీలో చేరే సందర్భంలో పట్టణంలో ఏర్పాటు చేసిన బ్యానర్లపై దివంగత పేరా రామసుబ్బారెడ్డి ఫొటోలను పెట్టడంపై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ నుంచి బయటకు వచ్చేది లేదని, పేరా రామసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు తేల్చిచెప్పడంతో కోవెలకుంట్ల పట్టణంలో శ్రీధర్‌రెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.

వ్యవసాయానికి ఈ వారం విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లోనే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ రామమోహన్ చెప్పారు. కోవెలకుంట్ల, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల కింద జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. గుళ్లదూర్తి సబ్ స్టేషన్ పరిధిలోని పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు పీడర్లకు సంబంధించి ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ వివరించారు.

సంజామల: మండలంలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి పూట తొమ్మిది గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఏఈ దుర్గ శ్రీనివాస్ తెలిపారు. సంజామల, ఆకుమల్ల, నొస్సం, పేరుసోముల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పీడర్ల విద్యుత్ సరఫరా వేళలను వివరించారు. ముక్కమల్ల, ముదిగేడు, అల్వకొండ, వసంతాపురం, కమలపూరి, గిద్దలూరు, కానాల, అక్కంపల్లె, ఆర్.లింగందిన్నె, రామిరెడ్డిపల్లె పీడర్లలకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరుకు విద్యుత్ సరఫరా ఉంటుందని ఏఈ తెలిపారు.



డోన్ : కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు రామేశ్వరగౌడ్‌కు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సురేష్



బనగానపల్లె : వెంకటాపురంలో పింఛన్ అందజేస్తున్న వ్యవసాయసలహా మండలి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్‌డీ గురుప్రసాద్



డోన్ టౌన్ : లబ్ధిదారుడికి రూ. 3వేలు పింఛన్ అందజేస్తున్న కో ఆప్షన్ మెంబరు రఫీ



బేతంచెర్ల: గూటుపల్లెలో పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ రంగస్వామి

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- రైతన్నలకు అండగా సీఎం జగనన్న
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : వ్యవసాయ రంగానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని, పెట్టుబడి సాయం నుంచి దిగుబడులు అమ్ముకునేంతం వరకు ప్రభుత్వం అన్నివిధాలుగా రైతన్నలకు అండగా నిలిచిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని పశువైద్యశాల అవరణలో రూ.23.90లక్షలతో నిర్మించిన ఆర్బీకే-2, భానుముక్కలలోని రాంభూపాల్‌నగర్‌లో రూ.23.90 లక్షలతో నిర్మించిన ఆర్బీకేను ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సదర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సచివాలయాలకు అనుబంధంగా గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయించి రైతులకు అవసరమైన ప్రతి సేవను అందజేస్తున్నారని గుర్తు చేశారు. రైతుభరోసా రూ.13,500 ఇవ్వడంతో పాటు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ఏఓ సుబ్బారెడ్డి, పీఆర్ ఏఈ మహేష్, సర్పంచ్ ఈసారి యల్లమ్మ, జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, భానుముక్కల సహకర సంఘం చైర్మన్ నీలిశ్రీనివాసులు, మండల కో ఆప్షన్ సభ్యులు అనిల్, వార్డు సభ్యులు టీటీ వెంకట్రామిరెడ్డి, జీటీ శ్రీవేణి, ముక్కు రమేష్ మహబూబ్ వలి, బండిబ్రహ్మానందరెడ్డి, అబ్బాస్, ముర్తుజా, నారాయణ, జీఎం నజీర్, సునార్ ఇక్బాల్, గౌండ మహబూబ్‌బాషా, ఈసారి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రూ.23.90 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే-2ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అభివృద్ధి నిరోధకుడు !

బనగానపల్లె టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి అభివృద్ధి నిరోధకుడిగా మారాడని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విమర్శించారు. రాష్ట్రం మొత్తం పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ జరిగిందని, మాజీ ఎమ్మెల్యే బీసీ కుట్ర మూలంగా బనగానపల్లె పేదలకు మాత్రం జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ.... ఇళ్ల స్థలాల పంపిణీపై కోర్టుకు వెళ్లకుంటే సుమారు 3,200 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీతోపాటు గృహాలు పూర్తయి మరో ఊరుగా మారేదని గుర్తు చేశారు. పేదలకు మంచి జరుగుతుంటే అడ్డంకులు సృష్టించడం బీసీ నైజమని, కొలిమిగుండ్ల మండలంలో పేదలకు భూ పంపిణీకి తాను చర్యలు తీసుకోగా మళ్లీ కోర్టు ద్వారా అడ్డుకున్నారని మండిపడ్డారు. బీసీ జనార్దన్ రెడ్డి... కోర్టు స్టేలతో పేదలకు జరిగే మేలును జాప్యం చేయగడేగాని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు, భూ పంపిణీ చేసి తీరుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

పూర్ణహుతితో ముగిసిన శ్రీ చౌడేశ్వరిదేవి దీక్ష విరమణ



అమ్మవారికి మొక్కుబడి చెలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ



అమ్మవారి దీక్ష విరమణకు ర్యాలీగా వస్తున్న మాలధారులు

బనగానపల్లె : మండలంలోని నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారి దీక్ష విమరణ సందర్బంగా ఈ నెల 5 నుంచి నిర్వహిస్తున్న చండీయాగం పూర్ణహుతితో ఆదివారం ముగిసింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ తదితర పూజాసామాగ్రి సమర్పించి హోమంలో పాల్గొన్నారు. దీక్ష విరమణ దారులు గ్రామంలోని శ్రీ చెన్నకేశస్వామి ఆలయం వద్ద ఇరుముడులు ధరించి ర్యాలీగా శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం చేరుకున్నారు. హోమంలో పాల్గొని దీక్షను విరమించారు. పీఆర్‌బుచ్చిఓబులరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఈఓ రామానుజన్, పెద్దలు పీఆర్‌మురళీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యనిస్తున్నామని, కొలిమిగుండ్లను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నామని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. మండల కేంద్రం కొలిమిగుండ్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డితో కలిసి జెడ్పీ చైర్మన్ పరిశీలించారు. ప్రధాన రహదారిలో రామ్‌కో సిమెంట్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గ్రామ పంచాయితీ నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులతో పాటు బస్టాండ్ వెనుక భాగంలో నిర్మిస్తున్న ప్రహరీని పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. గతంలో ప్రధాన రహదారి అస్తవస్తంగా ఉండేదని, రూ. కోటితో విశాలమైన సీసీ రోడ్డు నిర్మించామన్నారు. జల్‌జీవన్ మిషన్ పథకం కింద రూ.కోటి రూపాయలకు పైగానే వెచ్చించి రెండు చోట్ల చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టామన్నారు. అదేవిధంగా రామ్‌కో సహకారంతో రూ.13 కోట్లతో పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధితో పాటు పంక్షన్ హాల్ నిర్మిస్తున్నామని వివరించారు.



సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలిస్తున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రారంభానికి ప్రభుత్వ భవనాలు ముస్తాబు

- నేడు సచివాలయ, ఆర్బీకే భవనాలు ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాటసాని

కోవెలకుంట్ల: మండలంలోని భీమునిపాడు గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ప్రారంభోత్సవానికి ముస్తాబు అయ్యాయి. రూ. 38.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ. 23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని అన్ని హంగులతో నిర్మించారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ భవనాలను ప్రారంభిస్తారని ఎంపీడీఓ సయ్యదున్నీసా తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, తదితరులు హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ గ్రామ నాయకుడు అనిల్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.



రూ. 38.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం



రూ. 23.94 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే

నగరాన్ని తలపించేలా పట్టణం అభివృద్ధి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణాన్ని నగరాన్ని తలపించేలా అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. పెట్రోల్ బంకు సర్కిల్ నుంచి బేతంచర్ల రోడ్డు వైపు కిలోమీటర్ మేర రూ.4 కోట్ల నిధులతో రోడ్డు వెడెల్పు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు ఆదివారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ముందుగా ఎమ్మెల్యే స్వగృహం నుంచి బేతంచర్ల రోడ్డులోని డిగ్రీ కళాశాల వరకు వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి కాటసాని ర్యాలీగా వచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంలో బనగానపల్లె నియోజకవర్గంలో రూ. కోట్లు వెచ్చించి అభివృద్ధి వృద్ధి పనులు చేస్తున్నామని గుర్తు చేశారు. బనగానపల్లె పట్టణంలో రూ.22 కోట్లతో వండపడకల ఏరియా ప్రభుత్వ వైద్యశాల, రూ.8 కోట్లతో ప్రభుత్వ అతిథి గృహం నుంచి జీఎం టాకీస్ వరకు ఫోర్‌లైన్స్ సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేశామన్నారు. ఇంత అభివృద్ధి ప్రత్యక్షంగా కనిపిస్తున్నా... టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అభివృద్ధి ఎక్కడ జరగలేదనడం అవివేకమని ఎద్దేవా చేశారు. అభివృద్ధిపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఏఈ హుస్సేన్, గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్, అవుకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, షేక్‌కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, మండల కో ఆప్షన్ సభ్యులు అనిల్, పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, భానుముక్కల సహకారం సంఘం చైర్మన్ నీలిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు డోన్ విద్యార్థులు

డోన్ టౌన్ : నంద్యాల పట్టణంలోని గురురాజా ఇంగ్లిష్ మీడియం పాఠశాల్లో ఆదివారం జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. డోన్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనభరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యినట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగరాజు,మాణిక్యంశెట్టిలు తెలిపారు. పట్టణంలోని పాతపేట హైస్కూల్‌కు చెందిన తేజ వర్ధన్, రంగ, మధు, విష్ణుతో పాటు శ్రీసుధ స్కూల్‌కు చెందిన ప్రణీత్, విజయ్, షాహిద్ తదితరులు ఉత్తమ ప్రతిభ కనబరచారన్నారు. వీరు ఫిబ్రవరిలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక డోన్ డివిజన్ అధ్యక్షుడు సర్వజ్ఞమూర్తి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శాంతిప్రియ, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు వెంకటసుబ్బారెడ్డి, అబ్దుల్ లతీఫ్,కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పౌష్టికాహారం పంపిణీ

డోన్ : ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తామని ప్రార్థన సమయం నిర్వాహకులు జాన్‌ప్రభాకర్ తెలిపారు. స్థానిక రాధాక్రిష్ణ స్వీట్స్ షాప్ యజమాని చిదంబరం ఆర్థిక సాయంతో ప్రభుత్వాసుపత్రిలోని గర్భిణులు, బాలింతలు, రోగులకు ఆదివారం రొట్టె, పప్పు, గుడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మున్నా, దేవరాజులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



మరుగు దొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న నగర పంచాయతీ కమిషనర్, చైర్మన్

బేతంచెర్ల: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రాధాన్యత మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. పట్టణంలోని సంజీవగనగర్, హనుమాన్ నగర్, జంగాలపేట, దుర్గాపేట, వడ్డె పేట కాలనీల మహిళల విన్నపం మేరకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో కమ్యూనిటి మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.65 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు చేపట్టిన పనులను వారు పరిశీలించారు. పనులు వేగవంతం చేయడమే కాకుండా నాణ్యతగా చేపట్టాలని కంట్రాక్టర్‌కు వారు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దస్తగిరి, శ్రీనివాసులు, మురళీ, జమ్మన్న పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలలో బేతంచెర్ల విద్యార్థుల ప్రతిభ

బేతంచెర్ల: కర్నూలు పట్టణంలోని విజేత ఉన్నత పాఠశాలలో అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన హయ్యర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్టుకు బేతంచెర్లకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బ్లూ బెల్ట్‌కు దివ్య శ్రీ, బ్లూవన్ బెల్టుకు అమృత, సుచరిత, రుద్రతేజ, మణశ్విని, రెడ్ బెల్టుకు శ్రీవల్లి, జాకీర్, సాయి ధరమ్ తేజ , అయేషా ఎంపికయ్యారు. ఈసందర్భంగా అమెచ్యూర్ తైక్వాండో సెక్రటరీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ బ్లాక్ బెల్ట్ లక్ష్యంగా పెట్టుకొని సాధన చేయాలన్నారు. అనంతరం విద్యార్థిలకు బెల్టులు అందజేశారు.

అత్యాచారయత్నం కేసు నమోదు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఈడిగ శేఖర్‌గౌడ్‌పై అత్యాచారయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు నిందితుడు ఈ నెల 4వ తేదీన ఇదే గ్రామానికి చెందిన చాకలి నాగలచ్చమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా ఈడిగ శేఖర్‌గౌడ్ గుట్టుగా ప్రవేశించి బలత్కారం చేసేందుకు ప్రయత్నించినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా.. మా కక్షిదారుడు అయిన పెనుగొండ మల్లికార్జున తండ్రి పెనుగొండ వెంకటస్వామి వురఫ్ పెనుగొండ చిన్ననాగన్న ద్వారా సరియైన సలహా పొంది తెలియజేయడము ఏమనగా.. మా కక్షిదారుడు 02-05-2019న గుట్టపాటి నరేంద్ర రెడ్డి తండ్రి గుట్టపాటి రమణా రెడ్డి, శ్రీరామ నగర్, డోన్ పట్టణము, గారికి షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మమని నమ్మకముతో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ వ్రాయించి యిచ్చినాడు. డాక్యుమెంట్ నెం.1956/2019గా కలదు. ఈ విషయము మా కక్షిదారునికి తెలియదు. ఇటీవల మా కక్షిదారుడు విచారించగా సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా హక్కు పొంది ఏజెంటు అయిన గుట్టపాటి నరేంద్రరెడ్డి షెడ్యూలు భూమిలో 456 చ.గ. స్థలమును తన స్వంత తండ్రి అయిన గుట్టపాటి రమణారెడ్డి గారికి రూ.14,14,000/- అమ్మినాడు. సదరు అమ్మకము గురించి ఇంతవరకు కూడా మా కక్షిదారునికి తెలియపరచకుండా మరియు అమ్మిన మొత్తము పైకమును మా కక్షిదారునికి ఇవ్వకుండా నమ్మక ద్రోహము చేసినాడు. కావున మా కక్షిదారుడు పై కనపరచిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రద్దు పరచుకున్నాడు. కావున యావన్మంది ప్రజలు సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంటు గుట్టపాటి నరేంద్ర రెడ్డి ద్వారా క్రింది షెడ్యూలు దాఖలా భూమిని కొనవద్దని తెలియజేయుచున్నాము.

షెడ్యూలు: కర్నూలు జిల్లా, డోన్ మండలము, డోన్ నగర పంచాయితీ ఏరియాకు చెందిన భూమి వివరము.

(1) సర్వే నెం.284-2ఎ య.0-67 సెం.పైకి య.0-20 సెంట్లు, (2) సర్వే నెం.284-2బి య.1-61 సెం.పైకి య.0-50 సెంట్లు పై రెండు సర్వే నెంబర్లు వెరసి య.0-70 సెం.డెబ్బై సెంట్ల భూమి మాత్రము.

ఈ రెండు సర్వే నెంబర్లకు ఒకే హద్దులు: తూ: వంక, ప: సర్కారు ఓని రస్తా, ఉ: కడిమెట్ల నాగరాజు భూమి, ద: పెనుగొండ శ్రీనివాసులు భూమి, ఈ హద్దులకు లోనైన భూమి మాత్రము.

టి.ఇ. వేణుగోపాల్ గౌడ్, బి.ఎ., ఎల్.ఎల్.బి.
న్యాయవాది. ఇ.నెం: 4-149-31-1, టీచర్స్ కాలనీ,
డోన్-518222, నంద్యాల జిల్లా. Cell: 89193 41216.

